క్లుప్తంగా

నేడు ఈ- కోర్టు చాంబర్ ప్రారంభం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని కోర్టు ఆవరణలో మంగళవారం ఈ కోర్టు ప్రత్యేక చాంబర్‌ను జిల్లా న్యాయమూర్తి రాజేష్‌బాబు ప్రారంభిస్తారని కల్వకుర్తి జూనియర్ సివిల్ జడ్జి కావ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కోర్టు ప్రారంభంతో కక్షిదారులు కేసుకు సంబంధించిన వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. న్యాయవ్యాదులు సైతం క్రిమినల్, సివిల్‌కేసు, ఫైలింగ్ ఈ కోర్టు ద్వార నమోదు చేసుకోవచ్చని తెలిపారు. న్యాయవ్యాదులు, పోలీసు అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కొల్లాపూర్: రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కోసం ఆసక్తి కలిగిన యువతీ, యువకులు దరఖాస్తులు చేసుకోవాలని ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, శిక్షకులు భీమయ్యలు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, డీటీపీ కోర్సుల శిక్షణ రెండునెలల పాటు కొనసాగుతుందన్నారు. ఈనెల 31వ తేదీలోగా ఫౌండేషన్ కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

త్రైత సిద్ధాంతంపై ప్రచారం

తెలకపల్లి: మండలంలోని చిన్నముద్దునూర్‌లో ఆచార్య ప్రబోధనంద యోగేశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత గ్రంథాలను సోమవారం ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి అధ్యక్షుడు మనోహర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో సాయిశంకర్, ఆంజనేయులు, వెంకటయ్య, నర్సింహ, రమాదేవి, సుష్మ, మంజుల, శిరీష పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో సోమవారం వాసవీ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన క్యాలండర్లను వాసవీ సేవ ట్రస్ట్ అధ్యక్షుడు కొండూరు గోవర్ధన్, చైర్మన్ జూలూరి రమేష్‌బాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు శివజగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి నారాయణరాజు, ఈశ్వరయ్య, రమేష్, వెంకటరమణ, రవి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న సర్వే

కల్వకుర్తిరూరల్: ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్ల వద్దకు వెళ్లి అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో సర్వే కొనసాగుతోంది. మండలంలోని ఎంగంపల్లిలో నిర్వహించిన సర్వేలో శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాంగీర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

డిక్షనరీలు అందజేత

చారకొండ: మండలంలోని జూపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు సోమవారం గ్రామానికి చెందిన, పంజుగుల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పలుస ఎల్లయ్య గౌడ్ డిక్షనరీలను పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి అందజేశారు. వారి తల్లిదండులు పలుస హుస్సేన్ గెల్వమ్మల జ్ఞాపకార్థం నిఘంటువు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు, నాయకులు ముజ్జు, మల్లికార్జున్, బాలస్వామి, రాజేష్ తదితరులు ఉన్నారు.

హెల్మెట్ ధారణపై ర్యాలీ

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో సోమవారం హెల్మెట్ ధారణపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులకు హెల్మెట్‌పై డీజేవైఎం మండల కార్యదర్శి భరత్‌కుమార్ అవగాహన కల్పించారు. వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో వ్యక్తికి జైలుశిక్ష

వంగూరు: మండలంలోని శ్రీశైలం క్రాస్‌రోడ్డు వద్ద ఈనెల 19వ తేదీన కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసి కల్వకుర్తి కోర్టులో హాజరుపరుచగా నిందితుడు మల్లేష్‌కు జడ్జి మూడు రోజుల జైలుశిక్ష విధించినట్లు ఎస్‌ఐ మహేందర్ తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ

తిమ్మాజిపేట: మండలంలోని పోతిరెడ్డిపల్లిలో సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్యగౌడ్‌ను ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి పరామర్శించారు. మల్లయ్యగౌడ్ తల్లి మాజీ సర్పంచ్ చంద్రమ్మ దశదిన కర్మకు ఆయన హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వెంకట్రామ్‌రెడ్డి, శ్రీనివాస్ బహదూర్, మాధవులు, జంగయ్య ఉన్నారు.

త్వరలో రైతుభరోసా



రైతులకు స్ప్రింకర్ల పైపులను అందిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

బిజినేపల్లి: ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు త్వరలో రైతులకు రైతుభరోసా ఇస్తామని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా రైతులకు బిందుసేద్యం వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో రోడ్లకు, గుట్టలకు, వాగులకు కూడా పంట పెట్టుబడి సాయం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిందన్నారు. బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణ మార్చిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతులకు అందించే రైతు భరోసా కేవలం వ్యవసాయం చేసే భూములకు అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి భాద్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో రూ. 31వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ చేశారని, బిజినేపల్లి మండలంలో 7329 మంది రైతులకు రూ.59 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయని వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాములు, ఏఓ నీతి, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, అమృత్‌రెడ్డి, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే సహించం

నాగర్‌కర్నూల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలకు పాల్పడితే సహించమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మునిసిపాలిటీ కార్యాలయ ఆవరణలో మోడల్ హౌస్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిసె లేని సమాజ స్థాపన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి నియోజకవర్గంలో 3500 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. మున్సిపల్ చైర్మన్ కల్పన, కమిషనర్ నరేష్ బాబు, కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం



ఎమ్మెల్యే వంశీకృష్ణను సన్మానిస్తున్న క్రైస్తవులు

అచ్చంపేట: క్రీస్తు మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేటలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ముందస్తు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భక్తి పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, నాటికలు ఆహుతలను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవులు బైబిల్ పఠనం చేయాలన్నారు. ఆర్డీఓ మాధవి, మార్కెట్ చైర్మన్ రజితమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

వంగూరు: అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాంగణంలో రూ.50 లక్షలతో నిర్మించే సమావేశ మందిరం, రూ.2.18 కోట్లతో వంగూరు నుంచి వెలుమలపల్లికి వెళ్లే రోడ్డుపై నిర్మించే వంతెన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఏమాత్రం నాణ్యతా లోపం లేకుండా నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు రమేష్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు యాదగిరిరావు, అల్వాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, క్యామమల్లయ్య పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ పట్టణ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్: టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం పట్టణ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశానికి ఆ సంఘం జిల్లా కార్యదర్శి కే.శంకర్ హాజరయ్యారు. ఈనెల 24న నాగర్‌కర్నూల్‌లో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా హెచ్.శంకర్, గౌరవ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా బి.రాజేష్, ఉపాధ్యక్షుడిగా జి.లక్ష్మమ్మ, ఏ.శ్రీనివాసులు, మోహన్‌రాజు, కోశాధికారిగా మల్లయ్య, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా కే.బాలాజీ, మహిళా సబ్ కమిటీ కన్వీనర్‌గా రమణి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సూర్యశేఖర్, అకడమిక్ కన్వీనర్‌గా రాధి, వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్‌గా నారాయణ, కార్యదర్శులుగా శివమ్మ, జ్యోతి, విజయశాంతి, నాగలక్ష్మి, ఫజియాబేగం, పవిత్రలను ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం

చారకొండ: ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతామని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎ. చిన్నయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం టీఎస్‌యూటీఎఫ్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా వై. యాదగిరి వ్యవహరించారు. గౌరవ మండల అధ్యక్షుడు పి. అంజయ్య, అధ్యక్షుడిగా ఎన్. మహిపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా రాంబిక్షమయ్య, ఉపాధ్యక్షుడిగా మాధవి, రామకృష్ణ, కోశాధికారిగా జగదీష్, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చెంచు గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొల్లాపూర్: చెంచు గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ గోవిందరెడ్డికి తెలంగాణ గిరిజన సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ మండలంలోని పలు చెంచుగూడెల్లో నివసిస్తున్న ప్రజలకు ఇప్పటికి ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు లేవన్నారు. గూడెలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటుచేసి చెంచులకు ఆధార్, రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరారు. గుర్తింపు కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్, జల్లాపురం సురేందర్, ఆదివాసి వెంకటస్వామి, సేవ్యానాయక్, మహేష్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

నల్లమల నుంచి జాతీయ స్థాయికి



అమ్రాబాద్: నాగర్‌కర్నూల్ జిల్లా పదరమండల కేంద్రానికి చెందిన బీనమోని మధుప్రియ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో రజతపథకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై ంది. కల్వకుర్తిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో క్రాసకంట్రి చాంపియన్‌షిప్‌లో రెండు కిలోమీటర్ల పరుగు పందెంలో ప్రతిభ కనబరిచి రజతపథకం సాధించింది. జనవరి12న ఉత్తరప్రదేశ్ మీరట్ గోల్ఫ్‌కోర్టులో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైంది.

రిజర్వాయర్ పనుల పరిశీలన



కోడేరు: మండలంలోని పస్పుల దగ్గరలో ఉన్న పస్పుల గట్టు, జొన్నలబొగుడ రిజర్వాయర్ పనులను సోమవారం ఫారెస్టు బీట్ ఆఫీసర్ పర్వీనాబేగం పరిశీలించారు. జొన్నలబొగుడ రిజర్వాయర్ లిఫ్టు-2 పరిసర ప్రాంతాల్లో రైతులు అప్రమతంగా ఉండాలని సూచించారు. రైతులు పస్పుల గట్టు వద్ద చిరుతపులి ఉందని తమకు సమాచారం ఇవ్వడంతో ఆయా ప్రాంతాల్లో సందర్శించినట్లు పేర్కొన్నారు. చిరుతపులి సంచరించిన ఆనవాళ్లు లేవని వివరించారు.

నిరసన ర్యాలీకి తరలిన నాయకులు



మన్ననూర్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం అచ్చంపేటలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో భారీ సంఖ్యలో తరలివెళ్లారు. నిరసన ర్యాలీకి తరలివెళ్లిన వారిలో సీనియర్ నాయకులు హన్మంత్‌రెడ్డి, ఎంఏ రహీం, వెంకటరమణ, బుచ్చయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రాజారాం, సత్యనారాయణ, అశోక్, బాలింగం గౌడ్, శివాజీ, కుమారస్వామి, మల్లేష్ ఉన్నారు.

పాస్టర్లకు దుస్తులు అందజేత

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని హోలి షాలేము చర్చిలో సోమవారం పాస్టర్లకు నూతన వస్త్రాలు, ఆర్థికసాయం అందజేశారు. 15 మంది పాస్టర్లకు గ్రామానికి చెందిన విగల విజయ్, దానం బాల్‌రాజ్‌లు స్వంత ఖర్చులతో వారికి నూతన వస్త్రాలు, కొంత ఆర్థికసాయం అందజేశారు. దేవదాసు, పలువురు చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలని వినతి

పెద్దకొత్తపల్లి: మండలంలో ఎస్టీ కార్పొరేషన్ నిధుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నిధులు విడుదల చేయాలని ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌కు సోమవారం హైదరబాద్‌లో చంద్రబండ తండా మాజీ సర్పంచ్ రామ్‌లాల్ వినతి ఇచ్చారు. మోహన్, నరేష్, రాజు, సంతోష్, భాషా ఉన్నారు.

పంట మార్పిడితో అధిక దిగుబడి



బిజినేపల్లి: పంట మార్పిడితో అధిక దిగుబడి సాధించవచ్చని పాలెం కేవీకే సమన్వయకర్త డా. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పాలెం కేవీకేలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సమగ్ర, సుస్థిర వ్యవసాయంపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. రైతులు ఒకే పంటను కాకుండా పలు రకాల పంటలను సాగు చేయాలని, సేంద్రియ పద్దతిలో ఆహార పంటలను సాగు చేయాలన్నారు. పెరటి తోటల సాగు, పాల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తులపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో పాలెం కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

అందుబాటులో వరి విత్తనాలు

వెల్దండ: మండలంలోని ఆయా రైతు వేదికల్లో సబ్సిడీ వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిణి శోభారాణి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వరిలో 1010రకం (కేఎన్‌ఎం-1638), రూ.303, ఎంటీయూ 1010 రకం రూ.745లకు ఇస్తునట్లు వివరించారు. వరి విత్తనాలు 50శాతం సబ్సిడీ ఇస్తునట్లు తెలిపారు. రైతులు మేలైన విత్తనాలను ఎంచుకోవాలని సూచించారు.

ప్రతిభ వెలికితీసేందుకే క్విజ్ పోటీలు

చారకొండ: విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను చాటేందుకు క్విజ్, ఇతర పోటీలు నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎం ఝాన్సిరాణి అన్నారు. గణిత శాస్త్రవేత శ్రీనివాస రామానుజన్ జయంతి వేడులను పురస్కరించుకొని సోమవారం మండలంలోని జూపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, గణితం సూత్రాలపై పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఆదివాసీలకు అండగా ఉంటాం



లింగాల: ఆదివాసీలకు అండగా ఉంటామని యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్‌రాథోడ్ అన్నారు. మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రపెంట, శ్రీరంగాపూర్‌లలో సోమవారం చెంచులకు దుప్పట్లు(రగ్గు), విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు చేయూత అందించే పలు స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

అచ్చంపేట రూరల్: ఇటీవల మృతిచెందిన ఆర్టీసీ కార్మికుడు మోహన్‌లాల్ కుటుంబ సభ్యులకు సోమవారం ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు రూ. 1.30 లక్ష ఆర్థికసాయం అందజేశారు. మోహన్‌లాల్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు నాగయ్యగౌడ్, ఏజేరెడ్డి, ఎంజీ నాయక్, వెంకటయ్య, కోక్యానాయక్, స్వామి, యాదమ్మ, అమ్రు, నారాయణ, ఏకేగౌడ్, రమేష్, చిన్నయ్య, మోహన్‌లాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని సోమవారం తహసీల్దార్ రామకృష్ణయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ బోర్డును ఆయన పరిశీలించారు. విద్యాలయం ప్రత్యేకాధికారి సుజాత పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో లాభాలు



మాట్లాడుతున్న జిల్లా అధికారి చంద్రశేఖర్

తెలకపల్లి: సస్యరక్షణ చర్యలతో లాభాలు ఆర్జించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని దాసుపల్లి రైతు వేదికలో క్లస్టర్ వైజ్‌గా ఎరువుల డీలర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు టి వాసు డీఏపీ ఎరువుల వాడకానికి ప్రత్యమ్నాయంగా కాంప్లెక్స్ ఎరువులపై అవగాహన కల్పించారు. మండలంలో చౌడు నేలల శాతం ఎక్కువగా ఉందని నేల స్వభావం అనుగుణంగా పంటలు సాగు చేయాలని వివరించారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ పంటలకు అనుగుణంగా మైక్రోన్యూట్రియన్స్, బయోఫెర్టిలైజర్, జీవన ఎరువులను వాడుకొని పంటల సాగు మెరుగుపర్చుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయ అధికారులు సలహాలు, సూచనలు తీసుకొని మంచి దిగుబడులు సాధించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి పి నర్మద, విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, విండో డైరెక్టర్ రాజమహేందర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్ కుమార్, సంతోష్, శ్రావ్యతోపాటు రైతులు, డీలర్‌లు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ



తిమ్మాజిపేట: మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి తండ్రి మర్రి జంగిరెడ్డి ఇటీవల మరణించడంతో సోమవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిలు మర్రి జనార్దన్‌రెడ్డి స్వగ్రామం నేరెళ్లపల్లికి వచ్చి మర్రి జంగి రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. జోగు ప్రదీప్, వెంకట్రామ్‌రెడ్డి శ్రీనివాస్‌బహదూర్, శ్రీనివాస్‌యాదవ్, వేణుగోపాల్‌గౌడ్, మాధవులు, వెంకటేష్, నాగసాయిలు, భాస్కర్‌గౌడ్, ఎల్లారెడ్డి, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మెటల్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

వెల్దండ: మండలంలోని తిమ్మోనిపల్లి-రాచూర్ గ్రామాలకు అజూర్ పవర్ 37 ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో సోమవారం కాంగ్రెస్ నాయకులు, కంపెనీ అధికారులు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హరికిషన్‌నాయక్ మాట్లాడుతూ రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక తిమ్మోనిపల్లి, రాచూర్ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషితో ఇరు గ్రామాలకు మెటల్‌రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. తిమ్మోనిపల్లి నుంచి రాచూర్ వరకు 4 కిలోమీటర్ల దూరం రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించి కంకర రోడ్డు వేసి మట్టి వేస్తామన్నారు. అనంతరం రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కంపెనీ సైట్ ఇంజనీయర్ మానేష్, టెక్నిషియన్స్ గోవింద్, మహేష్, సంతోష్, శివ, ప్రశాంత్, సంజన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, మాజీ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్యయాదవ్, మార్కెట్ డైరెక్టర్ కృష్ణ, నాయకులు పర్వత్‌రెడ్డి, గండికోట రాజు, పర్వతాలుయాదవ్, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రామస్వామి ఉన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి



ఏడీ ఓబులేష్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పీడీ అధికారి ఓబులేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నర్సింహ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో కొత్త గ్రామపంచాయతీలో ఖాళీగా ఉన్న క్షేత్ర సహాయకుల పోస్టులను సీనియర్ మేట్‌లతో భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నందిపేట భాస్కర్, అధ్యక్షుడు శంకర్, సీనియర్ మేట్‌ల సంఘం నాయకులు చెన్నరాయుడు, బాలస్వామి, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

మినీట్యాంక్‌బండ్ కోసం సర్వే

పెద్దకొత్తపల్లి: మండలంలోని వెనచర్లలో ఉన్న పెద్ద చెరువు కట్టను మినీ ట్యాంక్‌బండ్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఇరిగేషన్ ఈఈ నాగేశ్వరావు, డీఈ బాలకృష్ణ, మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ సర్వే చేశారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాధ, బాలస్వామి, రవికుమార్ భాస్కర్ రెడ్డి, రామకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల గణిత ప్రదర్శన

తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు గణితశాస్త్రానికి సంబంధించిన అంశాలను తయారు చేసి ప్రదర్శించారు. విశ్రాంత ఎంఈఓ విజయ్‌కుమార్ పాల్గొని తిలకించారు. ఉపాధ్యాయులు మురళీమోహనాచార్యులు, కరుణశ్రీ, శ్రీనివాసులు, మల్లేష్‌గౌడ్, భాస్కర్, కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

రామానుజన్‌కు నివాళి

దోమలపెంట: ఈగలపెంటలోని డీఏవీ ఆంగ్ల పాఠశాలలో సోమవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్‌కు నివాళులర్పించారు. భూగర్భ కేంద్రం సీఈ రామసుబ్బారెడ్డి, ఎస్ఈ(ఓఅండ్ఎం)ఆదినారాయణ, ఈఈ(సివిల్) రమేష్, రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గణేష్ ఉత్సవాలు, నటరాజ్ డ్యాన్స్ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ జె.ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

చారకొండ: నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28 నుంచి మూడు రోజులపాటు నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకుడు చిన్నయ్య కోరారు. మండల కేంద్రంలో సోమవారం మహాసభల వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. భవిష్యత్‌లో విద్యారంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మేధావులు సూచనలు, సలహాలు ఇస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తదితర హాజరవుతారని తెలిపారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం యాదగిరి, రాష్ట్ర సభ్యులు లింగమయ్య, మండల అధ్యక్షుడు మహిపాల్ నాయక్, గౌరవ అధ్యక్షుడు అంజయ్య, నాయకులు రవీందర్, రామకృష్ణ, రాంబిక్షమయ్య, కృష్ణయ్య, తుల్య, శ్రీకాంత్, జగదీష్ తదితరులు ఉన్నారు.